భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: అదనపు కలెక్టర్ నగేష్




**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ రైతులకు సూచించారు. శుక్రవారం కౌడిపల్లి మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామంలో ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తూకం, పలు రికార్డులు, ట్యాబ్ ఎంట్రీ, లోడింగ్ పక్రియను, తేమశాతాన్ని పరిశీలించారు. అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. లోడింగ్ ప్రక్రియను అతి త్వరగా చేపట్టాలని, లేబర్ ను, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని, నిబంధనల మేరకు తేమ శాతం ఉండాలని, నిర్వాహకులకు సూచించారు. మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar